నేడు డయల్ యువర్ వరంగల్-1 డీఎం

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 30 : వరంగల్-1 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఎం వంగల మోహన్‌రావు తెలిపారు. ఉదయం 11నుంచి 12గంటల వరకు 98663 73825 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్ల ప్రయాణికులు తమ సలహాలు, సూచనలు తెలపాలని కోరారు.

'విద్యార్థి సామర్థ్యాల పెంపు టీచర్లకు మాత్రమే సాధ్యం'

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 30 : విద్యార్థి సామర్థ్యాల పెంపు కేవలం ఉత్తమ టీచర్, పరిశోధకుడికి మాత్రమే సాధ్యమని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో బుధవారం విభాగాధిపతులు, ప్రిన్సిపాళ్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతర పరిశోధన, మెరుగైన బోధన, విద్యార్థుల అభిమానంతో ఉత్తమ అధ్యాపకులుగా గురింపు పొందగలుగుతారన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ మల్లారెడ్డి, పాలక మండలి సభ్యులు సురేశ్‌లాల్, రమ, డీన్ హనుమంత్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి మంజుల పాల్గొన్నారు.

గ్రామాల్లో ఈజీఎస్ పనుల గుర్తింపు

దామెర, అక్టోబర్ 30 : మండలంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేసే ఉపాధిహామీ పనుల గుర్తింపునకు ప్రభుత్వం సమగ్ర భాగస్వామ్య ప్రణాళికను రూపొందిస్తున్నదని ఏపీవో శారద బుధవారం తెలిపారు. గ్రామాల్లోని కూలీలకు పనులను కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. కూలీలకు వంద రోజుల పని దినాలను కల్పించేందుకు చర్య లు తీసుకుంటామన్నారు.

కేయూ అదనపు పరీక్షల నియంత్రణాధికారిగా ఇక్బాల్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 30 : కేయూ అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా ఇంజినీరింగ్ కళాశాల సహాయ ఆచార్యులు అసిం ఇక్బాల్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్బాల్ 2013లో సహాయ ఆచార్యులుగా ప్రవేశించారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్‌గా, ఇంజినీరింగ్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) వైస్ ప్రిన్సిపాల్‌గా, పరీక్షల విభాగ క్యాంపు ఆఫీసర్‌గా పని చేశారు. బెస్ట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా, భారత్ వికాస్ సంస్థ యంగ్ సైంటిస్ట్ అవార్డు పొందారు.

ఇద్దరి బైండోవర్

ఐనవోలు, అక్టోబర్ 30 : నల్లమారెమ్మ వాగు నాలా అక్రమణలో ఇద్దరు వ్యక్తులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. మండలంలోని పంథిని శివారులోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఉన్న నల్లమారెమ్మ వాగు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ (నాలా) అక్రమణ జరుగగా ఇటీవల ఇరిగేషన్ డీఈ ఎం శంకర్, తహసీల్దార్ విక్రమ్‌కుమార్, ఎస్సై శ్రీనివాస్ పరిశీలించారు. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌కు హద్దులు ఏర్పాటు చేసి, ఆక్రమించిన భూమిలో పోసిన మట్టిని తొలగించడానికి సదరు వ్యక్తులకు మూడు రోజుల సమయం ఇచ్చారు. బుధవారం ఆ వ్యక్తులు మట్టి తొలగింపు విషయంలో గొడవ పడగా, విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీనివాస్ వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ధాన్యం కొనుగోళ్లకు రైస్ మిల్లర్లు సహకరించాలి

■ కలెక్టర్ ప్రావీణ్య

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, అక్టోబర్ 30 : జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియకు రైస్ మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, డీఆర్డీఏ అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీవో 27 ప్రకారం 10% బ్యాంకు గ్యారెంటీ, లేదంటే సెక్యూరిటీ డిపాజిట్ సమర్పిస్తే ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ఒక్కో రైసు మిల్లుకు ఒక్కో వ్యవసాయ విస్తరణ అధికారిని నియమిస్తామని తెలిపారు. సన్న, దొడ్డు రకం ధాన్యాల లోడులను వేర్వేరుగా రైస్ మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏమైనా సమస్యలు ఎదురైతే 24 గంటల్లోగా అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. నిబంధనల మేరకు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్డీవో నాగపద్మజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మేనేజర్ మహేందర్ పాల్గొన్నారు.

బీసీ కమిషన్ బృందం పర్యటనకు ఏర్పాట్లు చేయాలి..

నవంబర్ 2న బీసీ కమిషన్ బృందం రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి వస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణకు నవంబర్ 2న కలెక్టరేట్‌కు బీసీ కమిషన్ బృందం రానుందన్నారు. సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ డీడీ రాంరెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోలు..

జిల్లా టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు కలెక్టర్ ప్రావీణ్యను కలిసి పుష్పగుచ్ఛం అందించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కోశాధికారి పనికెల రాజేశ్, కేంద్ర సంఘం నేతలు రామునాయక్, మోయిజ్, లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు రాజీవ్, ప్రణయ్, హ్యాపీ గ్రేస్, రవళిక పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నూతన ఆర్‌డీవో..

హనుమకొండ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన రమేశ్ రాథోడ్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మొక్కను అందజేశారు.

కలెక్టర్‌ను కలిసిన సీనియర్ సిటిజన్స్

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధికారులకు 2007 సీనియర్ సిటిజన్స్ చట్టంపై శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షుడు కజాంపురం దామోదర్ ఉన్నారు.

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు..

కలెక్టర్ ప్రావీణ్య ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. జీవితాల్లో చీకట్లు తొలగిపోయి వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.

హసన్‌పర్తి : జాతీయ రహదారిపై సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

ఎల్కతుర్తి/హసన్‌పర్తి, అక్టోబర్ 30 : విద్యుత్ చార్జీలను పెంచబోమని డిస్కంలు ప్రకటించడాన్ని హర్షిస్తూ బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచుతుందని వార్తలు రాగా, బీఆర్ఎస్ నాయకులు పలు ప్రాంతాల్లో ఆందోళన చేపట్టారు. దీనికి తలొగ్గిన ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచబోమని చెప్పడంతో సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, నాయకులు తంగెడ నగేశ్, కడారి రాజు, గుండా ప్రతాప్‌రెడ్డి, చెవుల కొమురయ్య, దేవేందర్ రావు, సంపత్ పాల్గొన్నారు. ప్రజలకు అండగా నిలబడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ అన్నారు. హసన్‌పర్తిలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడిచినా ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ప్రజలు కాంగ్రెస్‌ను తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రజినీకుమార్, చంద్రమోహన్, భిక్షపతి, రాజేందర్, శరత్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కుసుమ సత్యనారాయణ- సరస్వతి దంపతులను సత్కరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

అందరివాడు కుసుమ.. పనికే మొదటి ప్రాధాన్యం

కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ ఆత్మీయ సన్మాన సభలో పలువురు ఉన్నతాధికారులు

హనుమకొండ, అక్టోబర్ 30 : వృత్తినే దైవంగా భావించే కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కుసుమ సత్యనారాయణ పనికి ప్రాధాన్యం ఇచ్చేవారని పలువురు ఉన్నతాధికారులు, అధికారులు ఆయన సేవలను కొనియాడారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏవో కుసుమ సత్యనారాయణ, ఈ -సెక్షన్ సూపరింటెండెంట్ గార్లపాటి రుక్మిణిల ఉద్యోగ విరమణ సందర్భంగా ఆత్మీయ సన్మాన సభను నిర్వహించారు. సత్యనారాయణ టైపిస్టుగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి 37 సంవత్సరాల్లో వివిధ హోదాల్లో పనిచేసి అందరివాడిగా నిలిచాడని పలువురు పేర్కొన్నారు. రుక్మిణి సైతం బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించారని కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. కలెక్టరేట్‌లో కీలకమైన అడ్మినిస్ట్రేషన్ విభాగంలో సత్యనారాయణ, ఈ -సెక్షన్లో సూపరింటెండెంట్‌గా రుక్మిణి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించారని తెలిపారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన కుసుమ సత్యనారాయణ- సరస్వతి దంపతులు, గార్లపాటి రుక్మిణి- వెంకటేశ్వర రావు దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ, జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేశ్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్‌రావు, ట్రెస్సా రాష్ట్ర నాయకుడు గనిపాక రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు భాస్కర్ పాల్గొన్నారు.

ఎల్కతుర్తి/భీమదేవరపల్లి: మాట్లాడుతున్న జడ్పీ సీఈవో విద్యుల్లత

కుల గణన పకడ్బందీగా నిర్వహించాలి

■ జడ్పీ సీఈవో విద్యుల్లత

ఎల్కతుర్తి/భీమదేవరపల్లి/కమలాపూర్/హసన్‌పర్తి/దామెర/శాయంపేట/ఐనవోలు, అక్టోబర్ 30 : ప్రభుత్వం చేపట్టిన కుల గణనను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు జడ్పీ సీఈవో విద్యుల్లత సూచించారు. కుల గణన పై బుధవారం ఎల్కతుర్తి రైతు వేదికలో, భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ రైతు వేదికలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డిసెంబర్ 6 నుంచి 26 తేదీ వరకు ఈ కులగణన నిర్వహించనున్నట్లు చెప్పారు. సిబ్బందికి కేటాయించిన ఫార్మాట్‌లో వివరాలు సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్కతుర్తి, భీమదేవరపల్లి ఎంపీడీవోలు విజయ్‌కుమార్, వీరేశం, ఎంపీవోలు రవిబాబు, నాగరాజు పాల్గొన్నారు. కమలాపూర్‌లోని రైతు వేదికలో సమగ్ర కుటుంబ సర్వేపై పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ నిర్వహించినట్లు ఎంపీడీవో బాబు తెలిపారు. షెడ్యూలు కులాలు, బలహీన వర్గాల వివరాలను తప్పులు లేకుండా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రాంరెడ్డి, ఎంపీవో రవి పాల్గొన్నారు. హసన్‌పర్తి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వేపై ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఎం ప్రభాకర్ పాల్గొన్నారు. దామెర రైతు వేదికలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అవగాహన సదస్సు జరిగింది. మండల ప్రత్యేకాధికారి బాలరాజు మాట్లాడుతూ.. గ్రామాల్లో చేపట్టే ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబంలోని ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలన్నారు. సదస్సులో ఎంపీవో రంగాచారి, ఏఎస్‌వో భారతి పాల్గొన్నారు. సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని పరకాల ఆర్డీవో నారాయణ అన్నారు. శాయంపేట మండల పరిషత్‌లో ఎన్యుమరేటర్లకు శిక్షణ నిర్వహించారు. 150 నుంచి 175 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్ పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఫణిచంద్ర, ఎంపీవో రంజిత్, ఏవో గంగాజమున ఉన్నారు. ఐనవోలులోని రైతు వేదికలో సమగ్ర కుటుంబ సర్వేపై సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్స్‌కు ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రఘుపతిరెడ్డి, ఏఎస్‌వో జగన్, సూపరింటెండెంట్ రూపేశ్, జూనియర్ అసిస్టెంట్ విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

చీరెల పంపిణీ

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 30 : గ్రేటర్ 5వ డివిజన్‌లోని హనుమాన్‌నగర్ ఫేజ్-1 కాలనీలో దీపావళి పండుగ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి తన తల్లి పూలమ్మ జ్ఞాపకార్థం పారిశుధ్య కార్మికులకు చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చల్లా కుమార్ రెడ్డి, మొట్ల మనోహర్, దూలం రాంబాబు, సాధుల రఘుపతి పాల్గొన్నారు.

నియామక పత్రాల అందజేత

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 30 : కేయూ నూతన అదనపు పరీక్షల నియంత్రణాధికారులకు వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఆచార్య ముస్తఫా ఉద్యోగ విరమణ నేపథ్యంలో అయన స్థానంలో ప్రస్తుతం పీజీ సెక్షన్ అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా ఉన్న నాగరాజును నియమించారు. అదే విధంగా తిరుమలాదేవి పదవీ కాలాన్ని మరో సంవత్సరం పొడిగిస్తూ ఉత్తర్వులు అందజేశారు.

కాజీపేట రైల్వేస్టేషన్ మేనేజర్‌గా రవీందర్

కాజీపేట, అక్టోబర్ 30 : కాజీపేట రైల్వే స్టేషన్ మేనేజర్‌గా అగ్గి రవీందర్‌ను సికింద్రాబాద్ రైల్వే డివిజన్ అధికారులు ఎంపిక చేశారు. ప్రస్తుతం కాజీపేట రైల్వేస్టేషన్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సత్యనారాయణ రెడ్డి ఈ నెల 31న ఉద్యోగ విరమణ పొందుతున్నారు. ఆయన స్థానంలో కాజీపేట ఆర్ఆర్ఐ క్యాబిన్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రవీందర్ స్టేషన్ మేనేజర్‌గా బదిలీ చేశారు.

హోంగార్డులకు ట్రాఫిక్ యూనిఫాం అందజేత

సుబేదారి, అక్టోబర్ 30 : వరంగల్ ట్రాఫిక్ హోంగార్డులకు సీపీ అంబర్ కిశోర్ ఝా యూనిఫాంలు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

ట్రాఫిక్ యూనిఫాం అందజేస్తున్న సీపీ

టోల్ ఫ్రీ సేవలు మరింత విస్తృతం

హనుమకొండ, అక్టోబర్ 30 : టీజీఎన్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టోల్ ఫ్రీ నంబర్1912 సేవలను మరింత విస్తృతం చేసినట్లు హనుమకొండ సర్కిల్ ఎస్ఈ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌పై ఈ టోల్ ఫ్రీ నంబర్ 1912ను ముద్రిస్తునట్లు పేర్కొన్నారు. 24/7 ఈ టోల్ ఫ్రీ నంబర్ పనిచేస్తుందని తెలిపారు.

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు సాంబయ్యతండ్రి మృతి

రామస్వామి (ఫైల్)

మడికొండ, అక్టోబర్ 30 : మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పిడి సాంబయ్య తండ్రి రామస్వామి అనారోగ్యంతో స్వగ్రామం తరాలపల్లిలో మృతి చెందాడు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, విరసం నేత రవి, భరతక్క, శాంతక్క, మాజీ సీఐ కృష్ణమూర్తి తదితరులు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రామస్వామికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కొడుకు సదానందం ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా, సాంబయ్య, నాగేశ్ సుమారు 25ఏళ్ల కిందట మావోయిస్టుల్లో చేరారు. 20 ఏళ్ల కిందట నాగేశ్ దామెర వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, సాంబయ్య మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ భరద్వాజ నాయుడు, ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్

సీబీఎస్ఈ సైన్స్ చాలెంజ్‌లో గ్రీన్‌వుడ్ విద్యార్థుల ప్రతిభ

హసన్‌పర్తి, అక్టోబర్ 30 : సీబీఎస్ఈ సైన్స్ చాలెంజ్ పోటీల్లో గ్రీన్‌వుడ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల డైరెక్టర్ గిర్రెం భరద్వాజ నాయుడు తెలిపారు. 8 వతరగతి విభాగం నుంచి జాతీయ స్థాయిలో పాఠశాల నుంచి నేదునూరి సాయివిద్యాకర్, తొమ్మిదో తరగతి విభాగం నుంచి చిటికెల లేఖన ఎంపికయ్యారని ఆయన తెలిపారు. విద్యార్థులను హసన్‌పర్తిలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో బుధవారం పాఠశాల డైరెక్టర్లు చల్లా ధర్మారెడ్డి, గిర్రెం భరద్వాజ నాయుడు అభినందించారు.

వాహనం బోల్తా.. నలుగురికి తీవ్ర గాయాలు

ఆత్మకూరు, అక్టోబర్ 30 : ఆత్మకూరు శివారులోని దర్గా వద్ద బుధవారం టాటా మ్యాజిక్ బోల్తా పడి నలుగురికి తీవ్ర గాయాలు, మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం.. టాటా మ్యాజిక్ హనుమకొండ నుంచి ప్రయాణికులతో కమలాపురానికి వెళ్తుండగా ఆత్మకూరు శివారులో ఎదురుగా లారీ వచ్చింది. కాగా, లారీని ఓవర్‌టేక్ చేసుకుంటూ అంబాల గ్రామానికి చెందిన రాజకొమురయ్య ఎక్సెల్ బండిపై వస్తూ టాటా మ్యాజిక్‌కు ఢీకొట్టాడు. దీంతో రాజకొమురయ్య కాలు విరిగిపోయింది. టాటా మ్యాజిక్ రెండు పల్టీలు కొట్టగా, కమలాపురం గ్రామానికి చెందిన డ్రైవర్ అనుగు లక్ష్మణ్, మిర్యాల లావణ్య, బండారి మౌనిక, స్వామికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రశాంత్, క్రాంతి, నాగమల్లు రాధ, సారంగంకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని స్థానికులు 108 అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. ఘటనా స్థలాన్ని సీఐ సంతోశ్‌కుమార్ పరిశీలించారు.

ఎంజేపీలో ఐదుగురు విద్యార్థినులకు అస్వస్థత

హాస్పిటల్‌కు తరలింపు

ఆత్మకూరు, అక్టోబర్ 30 : గూడెప్పాడ్‌లోని విట్స్ కళాశాలలో నిర్వహిస్తున్న పెద్దాపురం మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినులు అస్వస్థకు గురైనట్లు తెలిసింది. బుధవారం వీరిని ఆటోలో ఊరుగొండలోని గాయత్రీ క్లినిక్‌కు తరలించారు. తీవ్ర జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలతో బాధపడుతుంటే హాస్పిటల్‌కు తీసుకెళ్తున్నట్లు స్టాఫ్ చెప్పారు. రెండు రోజుల్లో తగ్గకపోతే బాలికలకు టెస్టులు చేయాల్సి ఉంటుందని చెప్పారు. వివరాలు అడగడానికి ప్రిన్సిపాల్ అనితకు ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.

మాట్లాడుతున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

డిపార్ట్‌మెంట్ వాహనంలోనే ట్రాన్స్‌ఫార్మర్లు తరలించాలి

■ సమస్యల పరిష్కారానికే టోల్ ఫ్రీ నంబర్ 1912

■ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

హనుమకొండ, అక్టోబర్ 30 : ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిలయినపుడు డిపార్ట్‌మెంట్ వాహనంలోనే తరలించాలని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా కావాల్సిన వాహనాలను పెంచుకోవాలని, అందులో ప్రతి పనిముట్ల కిట్టు అందులోనే ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బుధవారం సాయంత్రం నక్కలగుట్టలోని టీజీఎన్పీడీసీఎల్ విద్యుత్ భవన్‌లో డైరెక్టర్లు, చీఫ్ జనరల్ మేనేజర్లు, నోడల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్‌ఫార్మర్లను తీసుకెళ్లే వాహనాలకు తప్పకుండా జియో ట్యాగింగ్ చేయాలన్నారు. పొలాల్లో వదులుగా ఉన్న లైన్లను నివారించేందుకు ఇక నుంచి 9.1మీటర్ మధ్య స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతం చేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్ 1912పై విస్తృత ప్రచారం చేయాలన్నారు. వంగిన పోల్స్, లూజు లైన్స్, తుప్పు పట్టిన పోల్స్, తక్కువ ఎత్తులో ఉన్న డీటీఆర్ ప్లింత్‌లు, లైన్ క్రాసింగ్, డబుల్ ఫీడింగ్ వచ్చే వాటిని గుర్తించాలన్నారు. వీటిని మార్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. విద్యుత్ అధికారుల పొలం బాట కార్యక్రమం విస్తృతంగా చేపట్టాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జ్ డైరెక్టర్లు అశోక్ కుమార్, సదర్‌లాల్, తిరుపతిరెడ్డి, మధుసూదన్, సీజీఎంలు తిరుమల రావు, అశోక్, రాజుహన్, కేఎన్ గుట్ట, బికంసింగ్ పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ కానిస్టేబుల్ రిమాండ్

సుబేదారి, అక్టోబర్ 30 : డీఎస్పీనంటూ ల్యాండ్ సెటిల్‌మెంట్లకు పాల్పడిన బీఎస్ఎఫ్ కానిస్టేబుల్ కొక్కుల పూర్ణచందర్‌ను మడికొండ పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మడికొండ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ కథనం ప్రకారం.. కొత్తపల్లి గ్రామానికి చెందిన భూపతి హరీశ్, అతడి బాబాయిలు సురేశ్, రమేశ్, శ్రీనివాస్‌కు భూ తగాదాలు ఉన్నాయి. ఈ విషయంలో బీఎస్ఎఫ్ కానిస్టేబుల్ భూపతి సురేశ్, రమేశ్, శ్రీనివాస్ తరపున ఈ నెల 22న మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ నిర్మానుష్య ప్రదేశానికి భూపతి హరీశ్‌ను పిలిపించాడు. తాను డీఎస్పీనని మీ బాబాయిలతో ఉన్న ల్యాండ్ సమస్యను సెటిల్‌మెంట్ చేసుకో.. లేకుంటే చంపేస్తానని బెదిరింపులకు గురి చేశాడు. ఈ విషయంలో బాధితుడు హరీశ్ మడికొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టి బీఎస్ఎఫ్ కానిస్టేబుల్‌ను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

కలెక్టరేట్ ఏవోగా గౌరీశంకర్

హనుమకొండ, అక్టోబర్ 30 : హనుమకొండ కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా గౌరీశంకర్‌ను నియమిస్తూ కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఏవోగా విధులు నిర్వర్తిస్తున్న కుసుమ సత్యనారాయణ ఉద్యోగ విరమణతో కలెక్టరేట్ డీ సెక్షన్ సూపరింటెండెంట్ గౌరీశంకర్‌ను ఏవోగా నియమించారు. అదే విధంగా డీ సెక్షన్ సూపరింటెండెంట్‌గా ఎన్నికల విభాగంలో పని చేస్తున్న రామకృష్ణకు పోస్టింగ్ ఇస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఇన్‌స్పెక్టర్ రవికుమార్ సస్పెన్షన్

సుబేదారి, అక్టోబర్ 30 : ఓ బాలికను లైంగిక వేధింపులకు గురి చేసిన